జోరుగా.. హుషారుగా

- పల్లా గెలుపు కోరుతూ బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం
- చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు

జనగామ చౌరస్తా, నవంబర్ 9 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం జనగామ పట్టణ కేంద్రంలోని ఒకటో వార్డుతోపాటు 30వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఒకటో వార్డు ఇన్‌చార్జి కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సేవెల్లి మధుసూదన్, మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్ మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే పేదల పెన్నిధి సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల ఆకాంక్ష మేరకు జనగామ జిల్లాను ఏర్పాటు చేసి, అద్భుతమైన కలెక్టరేట్‌ను ప్రారంభించి, మెడికల్ కళాశాలను మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు పల్లా గెలుపును కానుకగా అందివ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఒకటో వార్డు అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లపల్లి సురేశ్, మోతె ఐలయ్య, ఉపాధ్యక్షుడు పిట్టల రాజేశ్, సీనియర్ నాయకులు జనగామ సత్తిరెడ్డి, రాకేశ్‌రెడ్డి, చింతల మహేశ్, యాదగిరి, బెజ్జం రాజేందర్, పాలడుగు ప్రదీప్, చింతల రమేశ్, కేమిడి యాదగిరి, కన్నారపు వంశీకృష్ణ, భార్గవ చంద్ర, ఇట్టబోయిన దుర్గా ప్రసాద్, తూర్పాటి బాలరాజు, నిడిగొండ చంద్రకాంత్, రంజిత్ సింగ్, నారన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వివరిస్తూ..

జనగామరూరల్ : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు అన్ని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కారుగుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, ఈ ఎన్నికల్లో తిరిగి కేసీఆర్‌ను గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు మన గడప తడుతాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల కళింగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, జడ్పీటీసీ నిమ్మతి దీపిక, మండల పార్టీ అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు రేఖ, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్దె విజయ, మండల సర్పంచ్, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు బొల్లం శారద, బండ లక్ష్మి పాల్గొన్నారు.

పల్లెల్లో పల్లా జోరు

నర్మెట : పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కోఆర్డినేటర్ పెద్ది రాజిరెడ్డి కోరారు. మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో కారు గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నర్మెట, వెల్దండ, కన్నెబోయినగూడెం, మల్కపేట, గండిరామవరం, హన్మంతాపూర్, బొమ్మకూర్ తదితర గ్రామాల్లో గులాబీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, సర్పంచులు, నాయకులు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, బానోత్ శంకర్‌నాయక్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, నీరేటి సుధాకర్, జంగిటి అంజయ్య, పండుగ నర్సయ్య, కంతి రాజలింగం, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

పల్లెల్లో జోరందుకున్న ప్రచారం

బచ్చన్నపేట : జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోరుతూ ఆలీంపూర్‌లో ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నర్సిములు, ఆర్బీఎస్ కోఆర్డినేటర్ బాల్‌రెడ్డి, కార్యకర్తలు పూజలు నిర్వహించారు. జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా బచ్చన్నపేటతో పాటు అన్ని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమం లో సర్పంచులు వడ్డేపల్లి మల్లారెడ్డి, కర్ణాల వేణుగోపాల్, బావండ్ల కృష్ణంరాజు, కొండి వెంకట్‌రెడ్డి, జావీద్, గుర్రపు బాలరాజు, జిల్లా సందీప్, అరుణ ఐలయ్య, మహేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, హరికృష్ణ, ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్, వినోద్, ఆంజనేయులుగౌడ్, కరికె కరుణాకర్, శ్రీనివాస్, యాకంరెడ్డి, దస్తగిరి, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, ముశిని రాజు, కోనేటి స్వామి, బాల్‌రెడ్డి, బాలకృష్ణ, భిక్షపతి, యాదిరెడ్డి, వెంకట్‌గౌడ్, సిద్దారెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

'పల్లా'కు హమాలీ సంఘం నేతల మద్దతు

పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపునకు పాటుపడుతామని బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ హమాలీలు ప్రకటించారు. ఈ మేరకు ఆయనను గురువారం వారు కలిసి తమ మద్దతు ప్రకటించారు. సర్పంచ్ తాతిరెడ్డి భవానీశశిధర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గొల్లపల్లి మల్లేశ్‌గౌడ్, గొల్లపల్లి సుమన్, హమాలీలు కర్రె నర్సిములు, మంగోలు శంకరయ్య, నర్సయ్య, కర్రె కనుకయ్య, పబ్బతి కనుకయ్య, కర్రె లింగం, శ్రీనివాస్, సలేంద్రి బాలరాజు, మామిడాల జంపులు, వెంకటేశ్, కనుకయ్య, రాములు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి

తరిగొప్పుల : సీఎం కేసీఆర్ సహకారంతోనే మండల అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజు, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీలాసంజీవ, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వంగ బీమయ్య పాల్గొన్నారు.

జనగామ ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తరిగొప్పుల : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

జనగామ రూరల్ : సిద్దెంకి ప్రచారంలో నాయకులు

తల్లి అస్తికలు కలుపబోయి మృతి

కోహెడ, నవంబర్ 09ః మండలంలోని బస్వాపూర్‌లో గురువారం విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కుంచనకోట యాదగిరి(42) తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. గురువారం దశదిన కర్మ కావడంతో అస్తికలను సమీపంలోని మోయతుమ్మెద వాగులో కలిపేందుకు సింగరాయ కొండల్లోకి వెళ్లాడు. అస్తికలను కలుపుతుండగా ప్రమాదవశాత్తు కుంచనకోట యాదగిరి కాలు జారి వాగులో పడిపోయి నీట మునిమృతిచెందాడు. తల్లి అస్తికలను కలిపేందుకు వెళ్లి యాదగిరి మృతిచెందడంతో గ్రామస్తులు కంటతడి పెట్టారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సాయం అందజేత

జనగామరూరల్, నవంబర్ 9 : మరిగడి పెద్దతండా(ఎం) గ్రామానికి చెందిన గుగులోత్ మహేందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబాన్ని గురువారం బీఆర్ఎస్ మండల నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచనల మేరకు రూ.5వేల ఆర్థిక సాయ మందించారు. సర్పంచ్ లచ్చిరాంనాయక్, నిమ్మాల స్వామి పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం

మాట్లాడుతున్న నర్సింహారెడ్డి, మాజీ ఏఎంపీ చైర్మన్ శ్రీనివాస్

రాయపోల్, నవంబర్ 9: దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని రైతుబంధు సమితి రాయపోల్ మండల అధ్యక్షుడు రేకుల నర్సింహారెడ్డి, ఉమ్మడి మండల ఏఎంసీ మాజీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్ అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రైతులకు 24 గంటల కరెంట్, రైతుబీమా, రైతుబంధు వంటి పథకాలు అన్నదాతలను ఆదుకుంటున్నాయన్నారు. గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు.దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే గజ్వేల్ తరహాలో గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతాయని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే ప్రయోజనం లేదని, రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య

జనగామ చౌరస్తా, నవంబర్ 9 : ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య సూచించారు. గురువారం కలెక్టరేట్ నుంచి పాలకుర్తి, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులు రోహిత్ సింగ్, మురళీకృష్ణ, రామ్మూర్తి (ఈఆర్వో)తో ఆయన నామినేషన్ల ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుండడంతో ఈఆర్వో కార్యాలయాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్క్రూటినీ, పోలింగ్ స్లిప్పుల పంపిణీ, సాక్ష్యం యాప్, సువిధ అనుమతులు, సీ-విజిల్ ఫిర్యాదుల పరిష్కారం, పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీ తదితర ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, నోడల్ అధికారులు ఇస్మాయిల్, అనిల్‌కుమార్, మొగులప్ప, రంగాచారి, జయంతి, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుకు ఐదు రోజులు సెలవులు

జనగామ చౌరస్తా, నవంబర్ 9 : దీపావళి పర్వదినం సందర్భంగా ఖరీదుదారులు, అడ్తిదారుల కోరిక మేరకు జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఈ నెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వరుసగా ఐదు రోజులు సెలవు ప్రకటించినట్లు గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం తెలిపారు. రైతులు తమ పంట ఉత్పత్తులను సెలవు రోజుల్లో మార్కెట్ యార్డుకు తీసుకురావొద్దని ఆయన సూచించారు. ఈ నెల 16న మార్కెట్ యార్డు తిరిగి పునః ప్రారంభమవుతుందని చైర్మన్ సిద్ధిలింగం తెలిపారు.

కాంగ్రెస్‌కు యూత్ కాంగ్రెస్ నాయకుడి రాజీనామా

నర్మెట, నవంబర్ 9 : కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లేదని, వర్గవిభేదాలతో పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేనందున కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు గుండేటి రాంచందర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్గ విభేదాల కారణంగా పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని గుర్తించకుండా వారి వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.

వాడవాడలా పల్లా సతీమణి ప్రచారం

జనగామ, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ) : జనగామ అసెంబ్లీ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ జనగామ మున్సిపాల్టీలోని వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ జనంలోకి వెళుతున్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ గురువారం జనగామ పట్టణంలోని 12, 17, 18, 19వ వార్డుల్లో కౌన్సిలర్లు గుర్రం భూలక్ష్మి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మ, బీఆర్ఎస్ నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, తోకల వేణుగోపాల్‌రెడ్డి, ఏనుగుతల సోమేశ్వర్, దామెర మల్లికాంభతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. పలు కాలనీల్లో నీలిమ నిర్వహించిన ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, బీఆర్ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి, గజ్జెల నర్సిరెడ్డి, మహిళ నాయకులు చెంచారపు పల్లవి, గంగాభవానీ తదితరులు ఉన్నారు.

ఓటు అభ్యర్థిస్తున్న నీలిమ